# ఏటా లక్షల పన్ను కడుతున్నా సవాలక్ష ఇక్కట్లు

**విహారి హోమ్స్ కాలనీ వాసుల ఆవేదన**

**ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 1, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ 1వ వార్డులోని విహారి హోమ్స్‌లో పలు సమస్యలతో సతమతమౌతున్న ఇటు మున్సిపల్ అధికారులు, అటు ప్రజాప్రతినిధుల్లో చలనం లేదని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇస్మాయిల్ ఖాన్‌గూడలో గల విహారి హోమ్స్‌లోని సమస్యలపై కాలనీవాసులు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలను వివరించారు. కాలనీలో ప్రదానంగా మురుగునీటి సమస్య, రోడ్లు అస్థవస్త్యంగా ఉన్నాయని అన్నారు. వీధిదీపాలు, వీధి కుక్కల బెడదతో పాటు మిషన్ భగీరథ తాగునీటి సరఫరా ట్రయన్‌రన్‌కే పరిమితమయ్యిందని తెలిపారు. కాలనీలో ప్రధానంగా డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో పాటు అవుట్‌లేట్ సమస్య తమ కాలనీ వాసులను వేధిస్తుందని తెలిపారు. సీసీ రోడ్లు లేక చినుకు పడితే చాలు కాలనీరోడ్లు చిత్తడిగా మారి అడుగడుగునా గుంతలతో బురదగుంటలను తలపిస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీలోని పలురోడ్లు బురదతో పాటు గుంతలమయంగా మారడంతో వృద్ధులు, మహిళలు జారీపడి ప్రమాదాల బారిన పడ్డారని తెలిపారు. వీధి దీపాలు సైతం మసకమసకగా ఉంటున్నాయని అన్నారు. వెలుతురు లేని బల్బులను ఏర్పాటు చేశారని వారు పేర్కొన్నారు. కాలనీలో




రోడ్డుపై ఏర్పడిన గుంతలను చూపిస్తున్న కాలనీ అధ్యక్షుడు ప్రభాకర్ తదితరులు

దాదాపు 70కి పైగా వీధికుక్కలు మిగతా 3లో

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



# చెట్టు చెట్టుకి మెట్టు దిగేట్టు



**ఎన్‌హెచ్ అథారిటీపై ఫలించిన పర్యావరణ వేత్తల న్యాయపోరాటం**

**950 భారీ వృక్షాలకు బాసటగా మూడేళ్ల పాటు ఉడుంపట్టు**

**హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణకు అడ్డంకిగా మారిన భారీ వృక్షాలు**

**రహదారి నిర్మిస్తే చెట్ల ఉనికికి ప్రమాదమని పర్యావరణ వేత్తల అభ్యంతరం**

**చెన్నై గ్రీన్‌ట్రిబ్యునల్‌లో కేసు**

**స్టే ఆర్డర్ రావడంతో మూడేళ్లుగా నిలిచిపోయిన రూ.1000 కోట్ల పనులు**

**150 చెట్లు తొలగించటానికి పర్యావరణ వేత్తలను ఒప్పించిన సిఎం**

**కేసు విత్‌డ్రాతో జాతీయ రహదారికి లైన్ క్లియర్**

**ఫోర్‌లేన్ పనులకు మార్గం సుగమనం**

**మన్నెగూడ నుంచి పోలీస్ అకాడమి వరకు 45 నిముషాలలో ప్రయాణం**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణకు ఎట్టకేలకు లైన్‌క్లియర్ అయింది. తెలంగాణ పోలీస్ అకాడమీ జంక్షన్ నుంచి మొయినాబాద్ మీదుగా మన్నెగూడ వరకు నిర్మించనున్నారు. రూ.వెయ్యి కోట్ల అంచనా వ్యయంతో 60 కిలోమీటర్ల మేరకు నాలుగులేన్ల రహదారి పనులు చేపట్టనున్నారు. మూడేండ్ల క్రితం పనులకు టెండర్లు నిర్వహించారు.



పర్యావరణవేత్తల పోరాటం ఫలితంగా రక్షణ పొందిన వృక్షరాజాలు ఇవే..

ప్రాజెక్టు నిర్మాణం సమయంలో పలు అభ్యంతరాలు వ్యక్తమైనాయి. పోలీస్ అకాడమి నుంచి మన్నెగూడ మార్గమధ్యలో 950 చెట్లు ఉన్నట్లు గుర్తించారు. రహదారి నిర్మిస్తే చెట్ల ఉనికికి ప్రమాదం ఏర్పడుతుందని పర్యావరణ వేత్తలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ చెన్నై గ్రీన్‌ట్రిబ్యునల్‌లో కేసు వేశారు. ఈ పిటీషన్‌ను పరిశీలించిన కోర్టు స్టే ఆర్డర్ రావడంతో మూడేళ్లుగా పనులు నిలిచిపోయాయి. అయితే, నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులు స్టే ఎత్తివేసేందుకు శత విధాలుగా ప్రయత్నించారు. ప్రస్తుతమున్న 950 చెట్లలో కేవలం 150 మాత్రమే తొలగించి మిగిలిన వాటిని మరోచోట నాటుతామని ప్రతిపాదించారు. పిటీషనర్లు దానికి అంగీకారం తెలిపారు. దాంతో శుక్రవారం ట్రిబ్యునల్‌లో స్టే ఎత్తివేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంట్రాక్టర్ పనులను పున:ప్రారంభించారు. పర్యావరణ వేత్తలను ఒప్పంచడంలో సీఎం, పరిగి ఎమ్మెల్యే టీ.రామ్మోహన్‌రెడ్డి కృషి ఎంతోగానో ఉంది. సుమారు యేడాది కాలంగా అందరినీ ఒప్పించగలిగారు.

**ఇరవై ఏళ్లుగా..నిరీక్షణ**

గతంలో వాహనాలు సంఖ్య చాలా తక్కువగా ఉండేది. 1995లో నిర్మించిన డబుల్ రోడ్డు సౌకర్యవంతంగా ఉండేది. జిల్లాలో క్రమేణా రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకుంది. 2004 తర్వాత హైదరాబాద్ శివారు ప్రాంతాల వైపు పెట్టుబడిదారులు ముందుకు వచ్చారు. లక్ష రూపాయలకు ఎకరం ఉంటే భూములు అమాంతంగా రూ.10 లక్షలకు పెరిగాయి. మరో ఐదేండ్ల తర్వాత కోట్ల రూపాయలకు చేరుకుంది. దానివల్ల శివారు ప్రాంతంలో ప్రైవేటు వాహనాల సంఖ్య కూడా పదింతలు రెట్టింపు కావడం గమనార్హం. రాజధాని హైదరాబాద్‌కు ఆనుకుని ఉన్నందున చేవెళ్ల, వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ తదితర ప్రాంతాల రాకపోకలు పెరిగాయి. ఆర్టీసీ బస్సులు, గూడ్స్ వాహనాలు, కార్లు, జీపులు, మోటారు సైకిళ్ల సంఖ్య పెరిగి రహదారి ఇరుకుగా మారింది. ఈ రహదారిపై రోజుకు 12 వేల వాహనాలు రాకపోకలు సాగిస్తున్నట్లు అంచనా. మార్గమధ్యలో మలుపుల వల్ల రోడ్డు ప్రమాదాలు కూడా పెరిగాయి. ఇరవై ఏండ్లుగా నాలుగు లేన్ల రహదారి ప్రతిపాదనలు ఉన్నా మొయినబాద్ వరకే పరిమితం చేశారు. వైయస్ రాజశేఖరరెడ్డి హయాంలో ప్రతి ప్రభుత్వ కార్యక్రమాన్ని చేవెళ్ల నుంచే శ్రీకారం చుట్టారు. ఎన్నో అభివృద్ధి మిగతా 4లో

**స్టే ఎత్తివేసేందుకు శత విధాల ప్రయత్నించిన ఎన్‌హెచ్ అథారిటీ అధికారులు**

**ససేమిరా అంగీకరించని పర్యావరణ వేత్తలు**

**సిఎం జోక్యంతో సమస్య పరిష్కారం**

**800 చెట్లు యథాతథంగా వేరొక చోటకు తరలించాలని రేవంత్ ఆదేశం**

# 11 నుంచి ధారూరు జాతర

**మౌలిక సదుపాయాల కల్పనకు అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ ఆదేశం**

**వికారాబాద్, నవంబరు 1, ప్రభాతవార్త :** ధారూరు జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని అని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. శనివారం ధారూర్ జాతరకు సంబంధించి ఏర్పాట్లపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారుల ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, దారూర్ జాతర నవంబర్ 11 నుండి 16 వరకు జరుగుతుందన్నారు. జాతరకు లక్షల సంఖ్యలో భక్తులు రావడం జరుగుతుందని దానికి అ నుగుణంగా సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. 24 గంటలు సంబంధిత శాఖలు అధికారులు విధుల్లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అధికారులు సమన్వయంతో పని చేస్తూ జాతర సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. త్రాగు నీరు, విద్యుత్తు, సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఆరోగ్య శిబిరాల ు ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారులకు సూచించారు. జాతరకు చాలా మంది ముఖ్యులు వచ్చే అవకాశం ఉన్నందున పోలీస్ బందోబస్తుకు సిబ్బందిని సమకూర్చాలని అధికారులకు తెలిపారు. జాతరలో సంబంధిత సౌకర్యాల ు మిగతా 2లో



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

## చటాన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జ్‌కి

# ఎట్టకేలకు కదలిక



ఓవర్ బ్రిడ్జి నిర్మాణ స్థల మ్యాప్‌ను పరిశీలిస్తున్న సిఇ రాజేశ్వర్ రెడ్డి

**రూ.184 కోట్ల నిధులు మంజూరు**

**నిర్వాసితులకు నష్టపరిహారం నిధులు రూ.34 కోట్లు**

**మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ ఖాన్ బాబర్ వెల్లడి**

**నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ఆర్‌అండ్‌బి సిఇ**

**షాద్‌నగర్, నవంబరు 1, ప్రభాతవార్త :** షాద్‌నగర్ పట్టణ కేంద్రంలో ఎంతో కాలంగా నియోజకవర్గ ప్రజలు ఎదురు చూస్తున్న చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులలో కదలిక ప్రారంభమైంది. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రకటించిన విధంగానే బ్రిడ్జ్ నిర్మాణ విషయంలో అధికారులు బ్రిడ్జ్ను నిర్మించే స్థలాన్నీ పరిశీలించారు. దీంతో బ్రిడ్జి నిర్మాణ పనులకు ప్రభుత్వం త్వరలోనే శ్రీకారం చుట్టబోతుందని దీనికి సంబంధించిన వెసులుబాటులను పరిశీలించడానికి ఆర్ అండ్ బి శాఖ సిఇ రాజేశ్వరరెడ్డి, అదేవిధంగా విద్యుత్ శాఖ డీఏ శ్యాం సుందర్ రెడ్డి తదితర శాఖల అధికార బృందం కలుసుకున్నారు. శనివారం ఉదయం చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి స్థలం వద్ద స్థానిక మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, స్థానిక మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ నేత చేగూరి రాజేందర్ రెడ్డి తదితర నాయకులు సైతం ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. పనులు చేపట్టేందుకు వెసులుబాటులను పరిశీలిస్తున్నాం ఆర్ అండ్ బి ఎస్ఈ రాజేశ్వరరెడ్డి చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి కు 194 కోట్ల రూపాయలు ప్రతిపాదనలు పంపగా ప్రభుత్వం మంజూరు చేసిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్ తో ఈ రైల్వే వంతెన నిర్మాణ కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు అయితే ముం దుగా 184 కోట్లు నిధులు విడుదలయ్యాయని ఎస్సీ రాజేశ్వర్ రెడ్డి మీడియాకు తెలిపారు. వంతెన నిర్మాణం వద్ద ప్రస్తుత పరిస్థితులు ఇండ్లు అదేవిధంగా ఇక్కడ విద్యుత్ లైన్లు ఎలా ఉన్నాయి రోడ్డు ఎలా ఉంది అని విషయాలను కూలంకషంగా పరిశీలించడానికి ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. బ్రిడ్జ్ నిర్మాణంలో డిజైన్ స్వల్ప మార్పులతో పనులు చేపట్టబోతున్నామని త్వరలోనే ఈ పనులు ప్రభుత్వం ప్రారంభించబోతుందని దీని పరిశీలించడానికి ఇక్కడికి వచ్చినట్లు అధికారి రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. విద్యుత్ వనరులు అడ్డకేగా లేకుండా లైన్లు మార్చుతాం విద్యుత్ శాఖ డీఈ శ్యాంసుందర్ రెడ్డి చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం విషయంలో ఈ ప్రాంతంలో విద్యుత్ సరఫరా కు ఎలాంటి ఆటంకం కలగకుండా వంతెన నిర్మాణం డిజైన్‌కు మిగతా 3లో

**మత్స్యకార సొసైటీలకు ప్రభుత్వ భూమి ఇస్తే**

# భవనాల బాధ్యత నాది

**ఎంపి ఈటల రాజేందర్**

**శామీర్‌పేట, నవంబరు 1, ప్రభాతవార్త :** ప్రభుత్వం భూములు కేటాయిస్తే మత్స్యకార సొసైటీలకు భవనాలు నిర్మించే బాధ్యత నాది అని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. శామీర్‌పేటలో చేపల మార్కెట్ ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని స్థానిక మత్స్యకారులు ఎంపి ఈటల రాజేందర్‌ను కోరారు. ఈ పెద్ద చెరువుకు చేపపిల్లలు (విత్తనం) 7లక్షల20వేలు మంజూరు కాగ వీటిలో శనివారం 2.20లక్షల చేపపిల్లలను చెరువులో వదిలి ప్రారంభించారు. మిగతావి దశల వారీగ వేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం మత్స్యకారులకు పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని వాటిపట్ల జిల్లా స్థాయిలో మత్స్యకారుల సంఘాల సభ్యులతో త్వరలో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించటానికి చర్యలు తీసుకుంటామని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. శనివారం ఉదయం శామీర్‌పేట పెద్ద చెరువులో ప్రభుత్వం ఉచితంగా వంద శాతం మిగతా 2లో



శామీర్‌పేట పెద్ద చెరువు నీటిలో చేప పిల్లలు విడుదల చేస్తున్న ఎంపి ఈటల తదితరులు



# సిఎంఆర్ రైస్‌ను 12 లోగా అందజేయాలి

**అదనపు కలెక్టర్ లింగ్యానాయక్**

**వికారాబాద్, నవంబరు 1, ప్రభాతవార్త :** రైస్ మిల్లర్ల వద్ద ఉన్న సిఎంఆర్ రైస్‌ను నవంబర్ 12 లోపు అందజే యాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబ ర్‌లో ఖరీఫ్‌కు సంబంధించిన సీఎంఆర్, బ్యాంకు గ్యారంటీలు, అగ్రిమెంట్లు, తదితర అంశాలపై రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల అధికారులతో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైస్ మిల్లర్లు అందరూ బ్యాంకు మిగతా 2లో



విద్యార్థులతో మాట్లాడుతున్న రీజినల్ లెవెల్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్‌రెడ్డి

**విద్యార్థులను చితకబాదిన**


# పిఇటి సస్పెన్షన్

**ఆర్‌ఎల్‌ఓ శ్రీనివాస్ వెల్లడి**

**వికారాబాద్, నవంబరు 1, ప్రభాతవార్త :** వ్రికారాబాద మున్సిపల్ పరిధిలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో క్రీడోపాధ్యాయుడిని సస్పెండ్ చేస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. 6వ తరగతి చదువుతున్న విద్యార్థులను పీఈటీ చితకబాదడంతో, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల సిబ్బందిని నిలదీశారు. ఈ విషయమై పత్రికల్లో ప్రచురితం కావడంతో శనివారం మేడ్చల్, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల రీజనల్ లెవెల్ కోఆర్డినేటర్ అధికారి శ్రీనివాస్ రెడ్డి పాఠశాల ు ఆకస్మికంగా తనిఖీ చేశారు. జరిగిన విషయాన్ని విద్యార్థుల ను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల గదుల ు, డార్మెటరీ, కిచెన్‌ల ు పరిశీలించి, శుభ్రమైనవి ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని వార్డెన్‌ను ఆదేశించారు. విద్యార్థుల ను కొట్టిన కారణాల ు, విద్యార్థులు పాఠశాల వదిలి పారిపో వడానికి గల కారణాలు తెలుసుకొని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, ఉపాధ్యాయుల ను మందలించారు. విద్యార్థుల ను కొట్టిన పీఈటీ అన్వర్ ఖాన్‌ను సస్పెండ్ చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఉన్నత అధికారుల సూచనల మేరకు పీఈటీ, ఇతర ఉపాధ్యాయులపై, సెక్యూరిటీ గార్డ్ పై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

**పైపులు తెచ్చినట్టే తెచ్చి..**

# వెనక్కి తరలించారు



సిమెంట్ పైపులను తరలిస్తున్న దృశ్యం

**30 ఏళ్లుగా డ్రైయినేజీ సమస్య పీడిస్తోంది**

**పరిష్కరించరు.. వినే వాళ్లూ లేరు**

**ఎట్టకేలకు పైపులు తీసుకొస్తే ఆశపడ్డాం**

**ఇంతలోనే ఎత్తుకెళ్లిపోయారు**


**మున్సిపాల్టీ అధికారుల తీరుపై**

**ఇందిరానగర్ కాలనీ వాసుల ఆగ్రహం**

**మేడ్చల్, నవంబరు 1, ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య మూడున్నర దశాబ్దాలుగా కొనసాగుతోంది. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం పడినప్పుడల్లా వీధులన్నీ మురికి నీటితో నిండిపోతున్నాయి. దీంతో దుర్వాసనతో ఇళ్లలో ఉండలేని పరిస్థితి నెలకొంటోంది. పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారు. వర్షం పడితే ఇళ్లల్లోకి నీరు వస్తోంది. దీంతో మోరీలు నిండిపోతున్నాయి. తాము ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులను కలిసినా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. ఇటీవల డ్రైనేజీ పనులు ప్రారంభమవుతాన్న ప్రచారం జరిగింది. అధికారులు సిమెంట్ పైపులు సిద్ధం చేయడంతో స్థానికుల ఆశలు చిగురించాయి. అయితే శుక్రవారం ఉదయం మున్సిపల్ సిబ్బంది ఆ పైపులను తిరిగి తీసుకెళ్లడం స్థానికులను తీవ్ర ఆగ్రహానికి గురిచేసింది. పైపులు తీసుకెళ్తున్న అధికారులను ప్రజలు అడ్డుకున్నారు. డ్రైనేజీ సౌకర్యం లేకపోవడం దారుణమని మండిపడుతున్నారు. ముప్పై సంవత్సరాలుగా మురికి నీటిలో జీవిస్తున్నామని. ఇప్పటికి కూడా తమ కాలనీకి మురుగు సమస్య నుంచి విముక్తి కల్పించటంలేదని వాపోతున్నారు. కనీసం సమస్యలు వినేవారు కూడా లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం నిరక్ష్యం మాత్రమే కాదని., దళిత కాలనీ అవడంతో వివక్షత చూపిస్తున్నారని ఆరోపిస్తున్నారు. పలుమార్లు అధికారులను కలిసినా స్పందన లేదన్నారు. ఇందిరానగర్ కాలనీకి డ్రెయినేజీ పైపులు తీసుకువచ్చి మళ్లీ ఎవరి ప్రయోజనాలకోసం తీసుకెళ్లారో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. తమ సమస్యలను ఇప్పటికైనా పరిష్కరించకపోతే మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు చేపడమని హెచ్చరించారు.. మూడున్నర దశాబ్దాలుగా మురికి నీటిలో జీవించాం. ఇక మేము ఉపేక్షించలేం. ఆరోగ్యం, జీవన ప్రమాణం, గౌరవం అన్నీ కోల్పోయాం. ఇప్పుడైనా అధికారులు వచ్చి మా కాలనీని చూడాలి అని డిమాండ్ చేస్తున్నారు.



వర్షం వస్తే ఇందిరానగర్ కాలనీలో డ్రెయినేజీ దుస్థితి ఇలా..



**విద్యుత్ అధికారులకు**

# శాపనార్థాలు

**- కరెంటు కోతలపై హిజ్రాల ఆగ్రహం**

**- షాద్‌నగర్ శాఖ కార్యాలయం ముట్టడి**

**షాద్‌నగర్, నవంబరు 1, ప్రభాతవార్త :** గత కొన్ని రోజులుగా సీఎస్కే విల్లాస్ ఫేస్ 2లో యాజమాన్యం నిర్వాకం కారణంగా కరెంటు సరఫరాను విద్యుత్ శాఖ అధికారులు నిలిపివేశారు. రాత్రింబవళ్లు కరెంటు లేకపోవడంతో విసుగెత్తిన స్థానిక సీఎస్కే ఫేసు 2 ప్రజలు విద్యాశాఖ అధికారుల తీరుపై మండిపడుతున్న క్రమంలో..ఇదే విల్లాస్‌లో నివాసముంటున్న కొంతమంది హిజ్రా లు విద్యుత్ శాఖ నిరక్ష్యంపై ఆగ్రహంతో షాద్‌నగర్ పట్టణ విద్యు శాఖ ఏఈ వినోద్ కార్యాలయాన్ని ముట్టడించారు. కార్యాలయం ముందు హిజ్రాల బృందం నాయకురాలు సంగీత ఆధ్వర్యంలో పలువురు హిజ్రాలు తిట్టిన తిట్టు తిట్టకుండా విద్యుత్ శాఖ పై దుమ్మెత్తి పోశారు. కరెంటు తీసివేయడానికి మనసు ఎలా ఒప్పిందని రాత్రింబవళ్లు కరెంటు లేకుండా ఎలా ఉంటామని తాగే నీరు కూడా లేకుండా చేశారంటూ హిజ్రాలు అధికారుల తీరుపై శాపనార్థాలు పెట్టారు. కొంతమంది హిజ్రాలు సహనం నశించి అధికారులను బండబూతులు తిట్టారు. ఇదేం పద్ధతి అని వాయించేశారు. సీఎస్కే వెంచర్ యజమాని చాలామందికి ఇక్కడ ఇండ్లు అమ్మిన తర్వాత కరెంటు ఏర్పాటు విషయంలో నిరక్ష్యం వహించడంతో ఈ సమస్య ఏర్పడిందని కాలనీవాసులు చెబుతున్నారు. అదేవిధంగా మొదట విల్లాస్ లు అమ్మిన సీఎస్కే వెంచర్ ఓనర్ సురేష్ అగర్వాల్ ఆ తర్వాత శిల్ప సంస్థ వారికి తిరిగి ఫేస్ టు ప్రాంతాన్ని అమ్మివేశారని చెబుతున్నారు. అయితే ఇరువురి మధ్య ఉన్న విభేదాల కారణంగా ఇప్పుడు ఇక్కడ విల్లాస్కున్న వారికి పూర్తిగా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఇక్కడ అద్దెకు ఉన్నవారు కూడా అనేక మిగతా 4లో



# తాండూరులో విద్యార్థుల మహా ధర్నా

**ఫీజు రియింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్**

